
**1983 ఉగాది కథానికల పోటీలో రు. 116/-లు కన్సొలేషన్ బహుమతి పొందిన కథ!**

అల్లదిగదిగో, దూరంగా కావట్టం నేదండీ, అదేనండీ పెంటపాలెం అంటే. అంతా కలిసి మూణ్ణాలుగేలు గడవుంటదండి. పదేనేలు పైనే ఉంటారండీ జనం. అయ్యా, పెద్దూరేనంటి. మరి కాపోప్తే సిన్నూరు అనుకున్నారేటండీ.




అవునాండీ, అలాంటీ పెంటపాలెం సానా సందడిగున్నాదండి. సందడిగున్నాదంటే ఉండదేటండీ మరి. తీర్తాలు గదండి.

తీర్తాలంటే ఏటీ, ఏడాదికోపాలొచ్చీ ఎల్లమ్మ జాతరనుకున్నారేటండీ! అచ్చీ, కాదండీ. దసరా పండుక్కొచ్చీ అమ్మతల్లి సంబరాలనుకున్నారేటండీ....అచ్చిచ్చీ అయ్యా కాదండీ.

మరేటంటారా?! పోల్చుకోలేకపోనారన్న మాటండీ....ఇయ్యి. అలాటిలాటీ తీర్తాలు గాదండీ. మామూలుగయితేనే అయిదేళ్ళకోపాలిగానీ రావండీ. అలాంటియ్యి ఈపాలి పదకొండేళ్ళు పట్టేసినాదండి. మరి పదకొండేళ్ళు పోయినాక ఒచ్చిన ఎలచ్చన్ల తీర్తాలుగదండీ. సంబరంగుండదేటండీ?! పెంటపాలెంల పంచాయితెలచ్చన్లండి.

అయ్యా. సంబరంగున్నాగండీ. మరం చాత, నాంచారయ్యకి అడాబిడీగా ఉన్నాదండి. ఆ బాబుకి సేతినిండా పనండి....అదేటండీ? నాంచారయ్యంటే ఎవులని అడుగుతున్నారా? బలేవోల్లండి మీరు. నాంచారయ్య పేరు సెపితే సుట్టుపక్కల పదూళ్ళలో బేపులు (కుక్కలు) కూడా నీళ్ళు ముట్టవండి. అంత బత్తండి.... స్సిస్సీ....

బయ్యం కాదండీ బాబయ్యా.

ఇంతకీ నాంచారయ్యంటే ఎవులనుకుంటన్నారండీ. మాజీ పెసిడెంటుగోరండీ. అయ్య సత్తిపెమానకంగా నంది బాబయ్యా. ఆయన్నెపుడయినా సూసినారేటండీ! సూసుండర్లెండి. సూత్తే మీరిలాగన్రండి. సూడ్డానికి నిజంగా రెండు కల్లూ సాలవండి. ఆ బాబుకి ఆరున్నర అడుగుల పొడావు సెరీరం ఉందండి ఆ సెరీరానికి ఏబయ్యారేళ్ళ వాయిసుందండి. అయినా పదారేళ్ళ వయసు కుర్రాళ్ళా వుంటారండి. రంగు నలుపేగానండీ, నూనిరాసిన కుండనాగా నిగనిగలాడతా వుంటారండి. అయ్యా, అవునాండి. ఆ బాబుకి మెడకాయమీన తలకాయుందండి. ఆ తలకాయకి పెద్ద పెద్ద బుగ్గమీసా లున్నాయండి. అంతేనేటండీ. ఆ

తలకాయ మీస టోపీ వుందండి. ఆ టోపీ వుంకోడి నెత్తిమీదెట్టేసీ సరుకుందండీ. ఆ బుర్రనిండా అంతేకాదండీ. పెద్ద పొట్టుందండి. ఆ పొట్ట డబ్బు దాచీసుకునీ ఇన పెట్టినాగానూ. వాడ్లు దాచీసుకునీ చిటికొట్టు నాగానూ వుంటదండి. ఆ నల్లటి సెరీరంమీద వెప్పుడూ తెల్లటి కద్దరు బట్టలుంటాయండి. బాబయ్యా.... మొత్తం మీన నాంచారయ్య బాఁవుని సూడగానే ఎలుగ్గొడ్డుకి ఎల్లేసినట్టుంటారండి. బొమ్మరాచ్చసికి బట్టకట్టినట్టుంటారండి.

అయితేటి పోనాదండీ. అణిగీ, మణిగ వుండీ పెళ్ళాం వున్నాదండి. ఆయమ్మగోరు మొగుణ్ని ఎదిరించీ రకం కాదండి. ఆ బిల్డింగం దాటి బయటికొచ్చీది కాదండి. కూలోళ్ళకి అన్నఁవెట్టేకాడ అన్నపూరణమ్మ తల్లండి.

నాంచారయ్యకి ఒకే ఒక్క కొడుకున్నాడండి. ఆ బాబు, బాబును మించినోడండి. ఆ కొడుక్కి లచ్చ రూపాయలిచ్చి కొనుక్కున్న డాకటేరు డిగ్రీ వుందండి. ఆ డాకటేరు బాబుని రెండు లచ్చలిచ్చి కొనుక్కున్న డాకటేరు పెళ్ళాం వుందండి ఆళ్ళిద్దరికీ పట్నంలో పేద్ద ఆస్పటాలున్నదండి. దాన్నిండా డబ్బులూ, జబ్బులూ వున్న మడుసులండి.

అంతే అఁఃఁపన్నారేటండీ. నాంచారయ్యకి ఆ సుట్టుపక్కల వందెకరాల మాగాణీ ఉందండి. పాతికెకరాల కొబ్బరి తోటుందండి. పదెకరాల మాఁవిడి తోటుందండి. పదిమంది పాలేళ్ళున్నారండి. పది జెతల ఎడ్లున్నాయండి. రెండు టాకటేర్లున్నాయండి. ఒక్కారుందండి. పట్నంల రయిసు మిల్లుందండి. అయిదరాబాదుల అయిదంతస్తుల ఒటేలుందండి. ఇసా పట్నంలో ఒకటోరకం సినేమాఆలుందండి. ఆ సుట్టుపక్కల పల్లెటూళ్ళన్నింటికీ సారా పాటుందండి. మరిసేపోనాను బాబయ్యా. పట్నాల పడుసు ముండుందండి.

మరి అలాటోల్లక్కాపోపితే, అలాటీ విలాటీవోల్లకి ఉండమంటే ఉంటదేటండీ పెసినెంటు గిరీ.

అంతే కదండి ఆ ముక్క ఒప్పుకుని తీరాలి గదండి. కానీ ఆ పోతురాజు ఒప్పుకోటల్లేగండి. "ఎల్లకాలం ఆ నాంచారయ్యే పెసినెంటేటి? యాం? నానఁవగూడదేటి? ఆడేటి, ఈ ఊర్ని గుత్తకి కొనీసినాడా? ఈపాలి ఎలచ్చన్లకి నానూ నిలబడతాను. యాం? నానెగ్గనేటి?" అంటన్నాడండి. అండఁవేటండీ, నిలబణ్నాడు కూడానండి.

ఏటండి? పోతురాజు గట్టోడేనా అనదుగుతున్నారాండి. నెగ్గుతాడంటావా? అనదుగుతున్నారాండి.... బలేవోల్లండి మీరు. ఎలచ్చన్ల వోలయినా నెగ్గొచ్చు కదండి. అల్లపుడు ఎలచ్చన్ల అనామతు నా కొడుకులంతా సెయ్యెద్దెట్టుకుని గెలిసీసినారు కాదేటండి బాబయ్యా మల్లీ ఈ మద్దిన, సవితెలెక్క ఊరేగినోల్లంతా గద్దెక్కిపోనారు కదండి. బాబయ్యా.... ఎక్కడయినా, ఏటయినా సెప్పొచ్చుగానీ ఈ ఎలచ్చన్ల ఏపొద్దు ఎలగుంటదో సెప్పనేం గదు బాబయ్యా.

అయితొకటండి. పోతురాజూ తక్కువోడేం కాదండి. పాతికెకరాల మాగానీ ఉందండి. ఏబయి ఎకరాల మాఁవిడి తోటుందండి. మరో పదెకరాల గరువుందండి. ఈ మద్దినే పట్నంల 'బారు' కట్టిచ్చినాడండి. కారు కూడా కొన్నాడండి. వింకో పేద్ద పాయింటంటేనండీ. కూనీసేయిస్పి,దాన్ని మాపీ సేయించీసుకోగల సత్తా వుందండి. వింతకు ముందొకటి రెండు పాల్లు ఆ పని సేసినాడండి.... ఈ మద్దిన ముండనికూడా పుంచుకున్నాడంటారు గానీండి, సమింగా తెలదండి. పెల్లాం మాత్రం సానా అందంగుంటాదండి. పోతురాజు బామ్మర్దీ అందంగానే వుంటాడండి. ఆరడుగుల జబరు మడిసండి. ఎర్రగా సినేమా వీరో లాగుంటాడండి. బామ్మర్ది అందంగుంటే

## పరిచయం

పుట్టింది శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో.

పెరిగింది, చదువుకున్నది ఎక్కువగా విశాఖ జిల్లాలోని విజయనగరం, నర్సీపట్నం, విశాఖలలో.

ఉద్యోగం చేస్తున్నది కృష్ణాజిల్లా, గుడివాడలోని అక్కినేని నాగేశ్వరరావు కాలేజీలో



కెమిస్ట్రీ లెక్చరర్‌గా.

మూడు పదులు దాటని వయసులో నేను సంపాదించుకోగలిగిన అతి విలువైనది- ముచ్చటపడి వచ్చి పెళ్లి చేసుకున్న లక్ష్మి సుజాత.

ఏదో చేయాలనే,రాయాలనే తపన,ఎన్నెన్నో నేర్చుకోవాలనే ఆరాటం నాకు ఉన్న జబ్బులు.

ఇంతకు ముందు అనేక కథలు, వ్యాసాలు అచ్చయినా, బహుమతి మాత్రం ఇదే. "ఆంధ్ర జ్యోతి" కి కృతజ్ఞతలు:

—మానేపల్లి హరిప్రసాద్




సగం ధర చెల్లిస్తే చాలు
ప్రఖ్యాత క్రౌన్ టి.వి.సెట్!
మిగిలిన మొత్తం సులభవాయిదాల పద్ధతిలో
చెల్లించే సదుపాయం! వివరాలకు సంప్రదించండి!
గుంటూరు జిల్లాకు ఆథరైజ్డ్ డీలర్స్:
హేపీ హోమ్
అప్లైయన్సెస్ & ఎలక్ట్రానిక్స్
4వ లైను, బ్రాడీపేట, గుంటూరు-522 002.
BABU ads • bachi

మనకేటి. నేకపోతే మనకేటి గానండీ—ఆ మద్దిన ఎలచ్చన్ల ఎమ్మెల్లే అయినాడండి. అచ్చిచీచ్చి .... అపొజిసను ఎమ్మెల్లే గాదండి. పవర్లున్న పారిటీయేనండి. అసలా బామ్మర్దికో రూలుందంటండీ. ఆ బాబెప్పుడూ పారిటీ మారడంటండి. ఏ పారిటీ పవరులుంటే, ఆ పారిటీయే నటండా బాబు.

అదిగో ఆ ఎమ్మెల్లే బామ్మర్ది దన్ను జూసుకునే పోతురాజు పంచాయతెలచ్చన్ల నిలబడినాడండి. నీకెందుకు నానున్నాను గందా అన్నాడటండి. ఆ బామ్మర్ది. పవరు మందేగదా. పచ్చనోట్లకి కొదవేటుందన్నాడటండి.

నెంతెమ్మెల్లే వయితే మాత్తరం. ఎన రెడితే ఎవులొల్లకుంతారండి. వాల్లకోరు గదండి. మరందుకే నాంచారయ్య కూడా వొల్లకోనేదండి. ఎంత డబ్బయినా కర్చెట్టనానికి రెడీగున్నాడండి. ఈ దెబ్బకి ఆడో, నానో తేలిపోవాలంటన్నాడండి. పెతకారీ నాకొడుకులంతా నాకపొజిసన్గ నిలబడిపోడఁవే అని గంగిల్లెత్తి పోతన్నాడండి. బాబూ, కొడుకూ కలిసి ఊరమ్మట పిచ్చి కుక్కల్లా తిరుగుతున్నారండి. ఇంటింటికీ తిరిగి దణ్ణాలెడతన్నారండి.

అంతే కాదండి. పోతురాజు కోలాటఁ వెట్టిస్తే నాంచారయ్యకోయడాన్నెట్టినాడండి. పోతురాజు అరికదెట్టితే. నాంచారయ్య బుర్రకదెట్టిచ్చినాడండి.

అయ్యాల బుదోరఁవండి, యింకెంత. ఆదోరఁవే గదండి ఎలచ్చన్లు. అయ్యాల మాపిటికి పోతురాజు రాయబారం నాటకం ఎట్టిచ్చినాడండి. నాంచారయ్య వప్పుడు కప్పుడు కొడుకుని పట్నం తోలేసి. మర్నాడు మాపిటికి మూ రంజుగుండే రికార్డింగు డాన్సెట్టిత్తన్నాడండి.

అయ్యాల బుదోరం అన్నాను గదండి. అయ్యాల మాపిటికి ఏటయినాదో ఎరికా?

అంతొరకూ ఊరమ్మట తిరిగి తిరిగి సీకటడీ యేలకి నాంచారయ్య కొంపసేరినాడండి. ఆళ్ళకీళ్ళకీ పన్లు పురమాయించి తలో దిక్కూ తగిలీసినాడండి. కోడికూరేసుకుని కూడు దినీసినాడండి. బయటి సీడీ మీద వాలుకురిసీల కాల్లు సాపుకు తొంగున్నాడండి. అఁవెరికా నించి తెప్పిచ్చిన పయిపు నోట్లెట్టుకుని రయిలు బండినాగా పుగవాగుతా వున్నాడండి.

అదిగో.... ఆ టయానికి లగెత్తుకుని ఒచ్చాడండి తఁవిటిగోడు. వొకటే ఒగుర్పులండి.... వొగిర్పి, వొగిర్పి....

“దండాలండి బాబయ్యా” అన్నాడండి.

నాంచారయ్య ఉలికిపడి “ఏట్రా తఁవిటీ? ఏటయినాది? అలగున్నవేటిరా? బేగిసెప్పు!” అన్నాడండి.

“ఏటి సెప్పమంతాఁవండీ, ఆ పోతురాజు బాఁవు ఏటిసేసినాడెరికా?”

“ఏటిసేసినాడ్రా? బేగి సెప్పెహె....”

“మాలపల్లిల మీటింగం ఎట్టినాడండి. ఆ బాబుతోపాటు అప్పిగాడు కూడా ఉన్నాడండి. అప్పిగాడి పెళ్ళాం సరిసిగుంట నేదండీ!! అదేనండి. సినేమా స్టారులా ఉంటాదిగదరా గుంట అని మీరు కూడా ఓపాలి అన్నారు గదండి. ఆ గుంటని, నిన్న మాపిటేల సింతలతోపుకాడ మనబ్బాయిగోరు పాడు సేస్సినారంటండి. సిమ్మాద్రి నేదండీ, ఆడూనూ, పోతురాజు మడుసులూ నూసినారంటండి. ఆల్లంతా కలిసి ఇయ్యాల సందేల కాశ్నించి గూడెంల తిరిగినారండి. గూడెం అలగాజెనఁవంతా అటు తిరిగిపోతారేటోనండి. ఆల్లందరికీ పోతురాజియ్యాల సారా గూడా పోయిత్తన్నాడండి. బాబయ్యా గూడెపోల్లు గొర్రెలు గదండి. అటు తిరిగిపోతా రేటో!! ఏటి సెయ్యాలేటో

ఒత్తుగా, నిగనిగలాడే,
ఆరోగ్యకరమైన కేశములకొరకు
స్వస్తిక్
పెర్ఫ్యూమ్డ్
కేస్టర్
హెయిర్ ఆయిల్






రోజంతా మీ కేశములను అందంగా,
మువ్వినవి మువ్వినట్టే ఉంచేసుకు—
స్వస్తిక్ పెర్ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్
ఆయిల్‌ను మీ కుటుంబంలోని
వారంవరూ మెచ్చుకొంటారు.

స్వస్తిక్ హౌస్‌హోల్డ్ అండ్ ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్, బొంబాయి.

shilpi dm 13/78 tel

# పాలరాతి కారల్ మార్క్సు

పూరి గుడిసెలపై ఎగిరిన నీ జండా
ఏడంతస్తుల మేడలపై కెగబాకటంచూసి

నీ సృజనాత్మక, శాస్త్రీయ సిద్ధాంతానికి
వక్ర భాష్యాలు చెప్పడం విని

నీవు చెప్పిన విప్లవ హింస
గూండాయిజం స్థాయికి దిగజారటం కని

నీ పార్టీ నాయకులు
పెట్టుబడిదారులకు అమ్ముడుపోవటం చూసి

నీ అంతర్జాతీయ స్థాయి పార్టీ
ముక్కలు చెక్కలవటం చూసి

నీటిలో చేపలా ప్రజా వాహినిలో వుండాల్సిన కమ్యూనిస్టులవి
ఎ సి బంగళాల్లో ఇంపోర్టెడ్ కార్లలో చూసి

కలకత్తాలో పాల రాతి విగ్రహంగా
మారిపోయావా కారల్ మార్క్సు !!

— సృజన్

బాబయ్యా...." అలా సెపుతానే ఉన్నాడండి తఁవిటిగోడు.

అయ్యన్నీ నాంచారయ్య ఇంటన్నారను కున్నారేటండి. నేదండి. ఆ బాబు బుర్ర విక్కడ నేదండి. కొడుకు వింత పని సేయిస్సినాడేటీ అని ఆలోసిత్తా ఉన్నాడండి. ఆ నరిసి గుంట బాగుంటాది. పిటపిటలాడి పోతా ఉంటాది. నిజఁవే అయితేటీ?.... కొంత ఎనకా ముందూ సూడొద్దా. ఎలచ్చన్ల రోజుల్ల విలాటీ పన్లు సేతే వెఁగ? నాల్రోజులు ఆగినాక సేసేసుకోకూడదా ఆ పని. సన్నాసెదవ. ఇంతకీ ఆదే సేసాడా ఈపని.... అఁ.... సేసే వుంటాడు. అలాటీ నా కొడుకే. విప్పుడేటి సెయ్యడం? ఆడు సూత్తే పట్నానికి పోనాడు. ఈ మాపిటికి ఇంకే టొత్తాడు. ఆ రికార్డింగు డాన్సు గుంటతో తొంగునే వుంటాడు. ఆ పోతురాజుగాడికి చాన్సు దొరికీసినాది. ఆ దసలే గుండిల్టీసీ నా కొడుకు. ఏదో ఒకటి సెయ్యాల.... లేకపోతే ఆ దూరుకోడు.... ఏటి సెయ్యాల? నాంచారయ్య బుర్ర ఏడెక్కిపోతన్నాదండి.

"ఒరే తఁవిటీ! దొడ్డిలో కోటేసుగా డుంటాడు. బేగి పిల్రా" అన్నాడండి నాంచారయ్య.

అందఁవే తడువు. లోనికి లగెత్తినాదండి తఁవిటిగోడు. అంత బేగానూ కోటేసుగా డొచ్చాడండి.

కోటేసంటే ఎవులనుకున్నారండి. గూడెపోడేనండి. నాంచారయ్య జీతగాడండి. పదేల్ల వాయిసునాడే సొమ్ముల కాయనానికి కుదిరినాడండి. విప్పుడాడికి పాతికేల్లండి మడిసి మంచి జబరుగుంటాడండి. పందెం పోతునాగ మంచి పొగరు గుంటాడండి. కండబట్టి ఉంటాడండి. ఏమాటకామాటే సెప్పుకోవాలండి నాంచారయ్య జీతగాల్లని పేఁవగా సూసుకుంటాడండి. బాగా మేపుతాడండి. ముపొద్దులా తిసమంటాడండి. తినకపోతే మీరేటి పన్సేత్తార్రా అంటాడండి.

"బాబయ్యా! పిలిసినారంట" అన్నాడండి కోటేసు.

"లోనేటి సేత్తన్నావురా?"

"మేకపోతుల్ని మేపుతున్నానండి. సోమ్మారం పారిటీ గదండి."

"బాగా బలిసినాయా?"

"అయ్య! మంచి కొవ్వు మీనున్నాయండి. పారిటీల మీరే సూత్తారు గదండి."

"సర్లే ఆటి కొవ్వు సంగతి తరువాత చూద్దాంగానీ. ఆ అప్పిగాడికి. సిమ్మాద్రిగాడికి కొవ్వు పట్టినాది కాఁమోసు. ఆల్లని తోలకరా పోయి. రానంటే కాళ్ళిర్గ కొట్టయినా తీసుకురా. తఁవిటిగోణ్ణి కూడా తీసుకెళ్ళు బేగెల్లండి. జాగ్రత్త మూడో కంటోడికి తెలకూడదు."

"చిత్తం బాబయ్యా" అని, బాణాకర్ర తీసుకు లగెత్తినారండి.

నాంచారయ్య ఆలోచన్ల పడినాడండి. ఓ అరగంటయ్యాతలికి తఁవిటిగోడూ కోటేసూ ఉత్తిసేతుల్తో ఎలిపొచ్చేసినారు.

"బాబయ్యా. ఆళ్ళిద్దర్నీ పోతురాజు మడుసులు దాచీసినారంటండి" అన్నాడండి తఁవిటిగోడు.

"దాచిత్తార్రా.... దాచీరా మరి. నానను కుంటానే వున్నాను. వురేయ్ తఁవిటిగా నువ్విడనే తొంగుదోరా. నువ్వింటికి పోరా కోటేసూ" అన్నాడండి నాంచారయ్య.

నాంచారయ్య కురిసీ నొంచి నెగిసినాడండి. పడగ్గదిలోకి కదిల్నాడండి. ఆలోచిత్తానే వున్నాడండి. మరి వంతలా ఏటయినాదో గానండీ- మాంచి ఉసారు ఒచ్చేసినాదండి. అంతేనండి. అదేటిదండి? అందలేటుంచినా సల్లగుంటాయి గదండి.... అఁ.... అదేనండి.... పిర్జండివో పారిన్ బుడ్డీ తీసినాడండి. ఓ గుక్క ఏసినాడండి. కారేసుకు బయలెల్లి నాడండి. ఆ కారు మేకపోతుమీన కురికీ తోడేలు నాగ ఉరికినాదండి. మల్లి సిటంల మేకపోతుని మింగిసిన తోడేలునాగ ఎనక్కొచ్చేసినాదండి. నాంచారయ్య కళ్ళు రగతం తాగిన పులి నోరునాగ ఎర్రగున్నాయండి. హాయిగ్గా తొంగున్నాడండి నాంచారయ్య.

* * *

నాంచారయ్యకి బాగా కునుకు పట్టేసినాదండి.

తఁవిటిగోడుకి అపుడే మెలుకువొచ్చినాదండి. ఇంకెంతండి వో గంటుంటే తెల్లారి పోద్దండి.

ఆ టయింల మాలపల్లి నుంచి నలుగురు పారొచ్చినారండి ఆల్లంతా ఏటో గాబరాగున్నారండి. ఉండేల్దెబ్బ తినీసిన కాకిపిల్లల్నాగున్నారండి. తోడేలు మీన కొచ్చిపడితే మేకలు బెగెలిపోతాయి సూడండీ. అద్దిగదిగో అల్లాగున్నారండి. పులొచ్చి మీనకురికేత్తా ఉంటే గొర్రెలు గాబరాగా అటిటూ పారెల్లిపోతయి సూడండీ. అదిగదిగో అలాగే వున్నాయండీ ఆల్ల ముకాలు.

"ఏట్రా? ఇలగొచ్చినారు?" అనడిగినాడండి తఁవిటిగోడు.

"సరిజెంటు....బాబుగోర్ని నెగ్గొట్టు" అన్నారండంతా.

"వే్రేటంత నరిజెంటు. బాబుగారు మాంచి నిదరమీనున్నారు విపుడే కునుకు పట్టింటాది. వుప్పుడు కాదు. సిటం ఆగండి."

"ముందు సెగ్గొట్టరా వంతంచే!"

"ఏ్రటా? ఏటి. ఆ గొడవేటి? పొద్దున్నే ఏటయినాది?" అనుకుంటా నెగిసొచ్చినాడండి నాంచారయ్య.

"బావుగోరూ. గోరం జరిగిపోనాది. కోటేసుగాణ్ని కారో. జీపో మట్టీసినాదండి. బుఱ్ర పూరాగా సిదిగిపోనాదండి. సచ్చిపోనాడండి."

తఁవిటిగోడు కొయ్యబారిపోనాడండి.

"ఏ్రటా? ఏటి నిజఁవే? ఎంత గోరం జరిగిపోనాది" నాంచారయ్య గుండెలమీన సెయ్యేసుకున్నాడండి. సాలా బరువుగొచ్చినాదండి గొంతక. మరా గుండెలో ఏటుంది మనకేం తెల్సద్ది బాబయ్యా!

"ఎవులి కారు మట్టించీసుంటాదిరా?" నాంచారయ్య బుఱ్రమీసాల యెనకనుండి వొచ్చినాదండి పెశ్న.

"ఇంకెవులండి. ఆ పోతురాజే అయ్యుంటాడండి. కోటేసుగాడు సాకునాటోడు గదండి. ఈ ఎలచ్చన్ల మా జోరుగ తిరగతన్నడు గదండి. ఆళ్ళకి మాకుళ్ళు గున్నాదండి" అన్నాడండి తఁవిటిగోడు.

"అంతే బాబయ్యా! అంతే అయ్యుంటదండి" అన్నారంతానండి.


"అంతేనేమోలే?" నాంచారయ్య బుఱ్ర మీసాల యెనక యెఱ్రపెదాలు కదిలాయండి. మరయితే ఏడిసాయో. నవ్వాయో తెలదండి.

"బేగి పదండ్రా. సూదాం పదండి" అని పలకర్రయినా సెయ్యకండ కార్ల బయలెల్లినాడండి నాంచారయ్య.

కోటేసు సెవం కాడ సానా మందిరి పోగయినారండి. కోటేసును మట్టించినోణ్ని మట్టిసేసెయ్యాలని అరత్తన్నాడండి గూడెం కుఱ్రోళ్ళు. ఉడుకురత్తం గద బాబయ్యా. అలాగే వుంటదండి మరి.

నాంచారయ్య కారు దిగి, సెవాన్ని సూసినాడండి. బుఱ్ర పూరాగా సిదిగిపోనాదండి. రగతంలో పడున్నాడండి.

మరా నాంచారయ్య బాబుకి బాద కలిగినాదో, సంతోసఁవే యేసినాదో గానండీ.... పైకి మాత్తరం ఆడదాయినాగ పొర్లి పొర్లి ఏడిస్సినాడండి. కింద కూకడబడిపోనాడండి. కూకడబడిపోయి.... "ఓరి కోటేసూ, ఎంత గోరం జరిగిపోనాదిరా.... ఆ పోతురాజుగాడికి నా మీన కోపముంటే



నన్ను సంపమను అంతేగానీ. ఇదేటిరా. మేకపోతునాటీ కోటేసుగాణ్ని బుగ్గిసేత్తాడా. ఈణ్ని సంపీత్తే ఈడికి దిక్కునేదనుకున్నాడు గావాల్న. ఆడి పాపం బయటపోద్దనుకున్నాడు గావాల్న. ఓరి. ఇనండ్రా. జాగరత్తగ ఇనండ్రా. ఆ నరిసి గుంటని ఆ పోతురాజే సెరిపీసినాడు. అదీ కోటేసుగాడు కళ్ళారా జూసినాడు. ఇంతలోకే ఆ పోతురాజుగాడు సిమ్మాద్రికి. అప్పిగాడికి సారా పోయిస్సి నామీద సెప్పిసినాడు. ఓరి తాగుబోతు నా కొడకల్లారా. మీరది నమ్మేసినారు.... ఇది సూణ్నేక.... సెనొద్దంటన్నా ఇనకండా.... మీ యందరికీ నిజం సెప్పేత్తానని ఈ కోటేసుగాడు రాత్రి బయలెల్లినాడు మరా ముక్క పోతురాజుగాడికెలగ తెలిసినాదో ఇంత గోరం సేయిస్సినాడు" అంటా నాంచారయ్య అరిస్సినాడండి.

తఁవిటిగోడు నోరెల్లబెట్టి సూత్తన్నాడండి. ఆడికదంతా కొత్త కదనాగుందండి. పేగులు పీక్కుతినీసీ రాబందుకేసి కుందేలు పిల్ల సూసినట్టు బిక్కుబిక్కుమంటూ సూసాడండి. నాంచారయ్యకేసి తాడని పట్టుకుని. తీరా అది పామయితే బయపడిపోయి ఎఱ్రి సన్నాసిలా సూసాడండి నాంచారయ్యని.

అక్కడున్న పెజందరినోనూ కలకలం బయలెల్లినాదండి. ఆల్లకీ కల్లనీల్లు ఎల్లిపొచ్చీసినాయండి. "కోటేసుగాడిమీద నాంచారయ్య బాబుకి ఇంత పేఁవా!" అని ముక్కుమీన ఏళ్లేసుకున్నారండి.

"ఇలాటీ గోరం నాను సూల్లేను. ఇలాటీ యెదవ పన్లు నాను సెయ్యలేను. ఇలాటీ నా మడిసి పోనాక నాకింక ఎలచ్చన్లక్కర్నేదు. నానొగ్గీసుకుంటాను. ఆ పెసిడెంటు గిరీ ఒట్టుకుని ఆర్నే ఊరేగమనండి" అని నాంచారయ్య కల్ల నీల్లెట్టుకునారండి.

అక్కడి పెజకి నాంచారయ్య మీన అబిమానం పెరిగిపోనాదండి. పోతురాజు మీన కోపఁవూ పెరిగిపోనాదండి. "నేదు బాబయ్యా! తమరు ఒగ్గీసుకోడాని కీల్లేదు. ఉండాల. మీరే ఉండాల. ఆ పోతురాజు గాడెలగ గెలుత్తాడో సూత్తాం" అని గొఱ్రెల మందనాగ ఒక్కసారి అరిసినారండి.

నాంచారయ్య కూంత తేరుకున్నారండి.

పోలీసులకి కబురెల్లినాదండి. పోతురాజుకీ ఎల్లినాదండి కబురు.

మద్దినేలకి పోలీసోల్లు వొచ్చినారండి. పుటోలు తీసినారండి. కేసు రాసుకున్నారండి అయేల మజ్జాన్నం నాంచారయ్య యింటికాడ కోడికూరతోనూ. సేప్పులుసుతోనూ బోయినం సేసినారండి. ఎలిపోనారండి.

* * *

ఆదోరం రానే వొచ్చీసినాదండి. ఎలచ్చన్లూ అయిపోనాయండి. మరవ్వక ఆగిపోతాయేటండీ. కడుపొచ్చినాక కనకుండా వుండగలరేటండి. ఎలచ్చన్లూ అంతేగదండి బాబయ్యా. అయిపోనాయండి.

సోమ్మారం వొట్లు లెక్కెట్టేసినారు కూడానండి.

ఏటి బాబయ్యా?!....ఎవులు గెలిసినారని అడుగుతున్నారా? ఇంత అమాయకులేటి బాబయ్యా!— నాంచారయ్యే గెలిసినాడండి. అలాగిలాగ్గాదండి. బెమ్మాండరంగా గెలిసినాడండి పోతురాజుకి.... అదేటిదంటారండీ. నాకు తిరక్కుంటంది బాబయ్యా.... ఏటంటే. డిప్పుజుత్తా అయ్యా. అది కూడా మిగలనేదండి. ఎలగ మిగులుద్దండీ మరి. కూనీ కేసుల జెయిల్లెట్టినారు గవా!

నాంచారయ్య యింటికాడ ఆ మాపిటికి పెద్దపారిటీ సండి. రొయ్యల యేపుడు సేసినారండి. సేప్పులుసూ సేసినారండి. పారిన్ బుడ్లు పగిలినాయండి. పడుసుగుంటలు నలిగినారండి.

అంతేకాదు బాబయ్యా. మూడు మేకపోతులు తెగినాయండి అయ్యఁ.... మేకపోతుల్ని పేఁవగా మేపడం ఎంమకండి. మరిలాటీ యవ్వారాలకి ఏసియ్యడానికే కదండీ.

ఆయ్య మాబాగా సెప్పారండీ. కోటేసుగాడు మేకపోతునాటోడేనండి.